క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన కురుమ సంఘం నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

రామడుగు: మండలంలోని కురమ సంఘం నాయకులు ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి సన్మానించారు. అనంతరం సంఘం భవనానికి రూ. పది లక్షలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీలో మాట్లాడినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కదారి వీరయ్య, జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కదారి ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపల్లి లచ్చయ్య, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోరె గట్టయ్య, నాయకులు ఈరల్ల విజయ్‌కుమార్, సాయిల్ల రాజమల్లయ్య, కదారి రాజేశం, లింగయ్య, రాయుడు, కొంరయ్య, కనకయ్య పలువురు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆదివారం ఇంటింటికి టీటీడీపీ కరపత్రాలను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ పంపిణీ చేశారు. టీడీపీ హయాంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సయ్యద్‌ఆరీఫ్, కోఆర్డినేటర్ ఎడ్ల వెంకటయ్య, దామెర సత్యం, షబ్బీర్, సమ్మయ్య, కమలాకర్‌రెడ్డి, మొండయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ పనులు ప్రారంభం

శంకరపట్నం: మండలంలోని ఏరడపల్లిలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహం నిర్మాణ పనులను సర్పంచ్ రంజిత్‌రావు ప్రా రంభించారు. కార్యక్రమంలో రాజశేఖర్, శ్రీనివాస్, కళ్యాణ్, అనిల్, కుమార్ తదితరులు ఉన్నారు.

మహిళలకు సన్మానం

సైదాపూర్: మండలంలోని ఘనపూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సర్పంచ్ వెంకటరెడ్డి అధ్యక్షతన మహిళా అధికారులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

సైదాపూర్: మండల కేంద్రంలో ఆదివారం కరీంనగర్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బయటకొస్తున్న జీపీ కార్యదర్శి ఆగడాలు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శి ఆగడాలు ఒక్కొటి వెలుగులోకి వస్తున్నాయి. విధులకు హాజరై యాప్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేసి బెల్ట్‌షాపుకు వెళ్తాడని, ప్రజలకు అందుబాటులో ఉండడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరణ ధృవీకరణ పత్రాల కోసం వచ్చే వారి నుంచి మామూళ్లు అడుగుతూ ఇవ్వనివారికి సకాలంలో సర్టిఫికేట్ రాకుండా, అనుకూలంగా వ్యవహరించిన వారికి రెండు రోజుల్లో అందిస్తున్నాడనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఓ వ్యక్తి మరణధృవీకరణ పత్రం కోసం వెయ్యి రూపాయలు పుచ్చుకున్నాడని సమాచారం. అలాగే కల్యాణలక్ష్మి పథకం కోసం వచ్చే వారిని సైతం మామూళ్లు అడుగుతూంటాడని, రెండు వేల నుంచి ఇరవై ఐదువందలలు ఇస్తేనే సకాలంలో సంతకాలు పెడుతూంటాడు, లేకపోతే ఇది లేదు, అది లేదంటూ పంచాయతీ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటాడనే వాదనలు బాధితుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇల్లు రెగ్యులరైజ్ చేయమని వచ్చే వారి నుంచి కూడా ఆమ్యామ్యాలు అడుతుంటాడని, అడిగినంత ఇస్తేనే ఆన్‌లైన్‌లో ఇల్లు మార్పిడి అవుతుంది, లేదంటే ఇతరుల పేరున మార్పిడి చేస్తానని బెదిరిస్తుంటాడని, గ్రామానికి చెందిన ఓ దళితుడు తన ఇల్లు ఆన్‌లైన్‌లో మార్పిడి చేయాలని కోరగా రెండు నెలల నుంచి తిప్పించుకుంటున్నాడు. చివరికి అమ్మిన మహిళ పేరుమీద ఆన్‌లైన్‌లో మార్పిడి చేశాడే తప్పా సదరు దళితుడి పేరుమీద మార్చలేదు. మహిళ పేరుమీద మార్పిడి చేసి కొత్త పంచాయతీకి తెరలేపాడు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవకతవకలు ఉన్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

భగవద్గీత ప్రచారం

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లి, లస్మన్నపల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత ప్రచారం చేశారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రాసిన 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం, పంపిణీ చేశారు. క్యాలెండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భగవద్గీత ప్రచార కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శ్రీదేవి, రామస్వామి, సతీష్, తిరుపతి, చంద్రవ్వ, కుమార్, బిందు, దివ్య, గోపిలు పాల్గొన్నారు.

ఆరోగ్య పథకం భళా.. అనుసంధానం డీలా..!

- ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులతో వైద్య సేవలు
- మందకొడిగా సాగుతున్న ఈ కేవైసీ ప్రక్రియ
- ఈ నెల 31 వరకు గడువు



ఆయుష్మాన్ భారత్ పథకంలో వివరాలు నమోదు చేయించుకుంటున్న గ్రామస్తులు

హుజూరాబాద్‌రూరల్: పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని తీసుకొస్తే..గ్రామీణ ప్రాంత ప్రజలను పథకానికి అర్హులను చేసే అనుసంధాన ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతోంది. ఆయుష్మాన్ భారత్ కింద తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం పొందే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2 లక్షల వరకే వైద్య ఖర్చులు చెల్లించేవారు. ఈ రెండు పథకాల విలీనంతో అదనంగా రూ. 3 లక్షల వరకు లాభం చేకూరనుంది. రేషన్ కార్డు నంబరుతో ఆయుష్మాన్ భారత్ అనుంధానం ప్రక్రియలో భాగంగా ఈ కేవైసీకి ఈ నెల 31 వరకు గడువు విధించారు. మండలంలోని చెల్పూర్, కేసీ క్యాంపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సుమారు 87 వేల జనాభా ఉండగా ఐదు నుంచి పదిశాతం మంది మాత్రమే నమోదు చేసుకున్నారు. అర్బన్‌లో ప్రారంభం కావాల్సి ఉంది.

ఎక్కడైనా ఉచితంగా సేవలు

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్య సేవలు పొందడానికి అవకాశం ఉంది. కుటుంబంలో ప్రతి ఒక్కరికి వేర్వేరుగా ప్రత్యేక కార్డులు జారీ చేస్తారు. గుండె, కాలేయం, మోకాలి చిప్ప మార్పిడి వంటి వాటితో 1,886 రకాల వ్యాధులకు చికిత్స పొందవచ్చు. వ్యక్తి తప్పనిసరి శిబిరం వద్దకు వెళ్తే ఫొటో తీసుకుని వివరాలు నమోదు చేసుకుంటారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా వివరాలు స మర్పించవచ్చు. దగ్గరలో ఉన్న పీహెచ్‌సీ, పట్టణ, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మిత్ర, ఏఎన్‌ఎంల వద్దకు వెళ్తే ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్ చెబితే చాలు నమోదు చేస్తారు.

స్పందిస్తే మేలు...

ఆరోగ్యమిత్రలు గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తూ వివరాలు నమోదు చేస్తున్నారు. ఎక్కడికక్కడ సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. తెల్లరేషన్ కార్డుతో అనుసంధానం చేస్తున్నారు. స్వచ్ఛందంగా వివరాలు సమర్పించడానికి ప్రజలు ముందు కురావడం లేదు. నమోదు ప్రక్రియ ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉండటంతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కల్పిస్తే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

అవగాహన కల్పించాలి



ఆయుష్మాన్ భారత్ పథకంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని విలీనం చేస్తూ వివరాలను అనుసంధానం చేసే విధానంపై గ్రామంలో అవగాహన కల్పించాలి.వివరాల నమోదుపై అవగాహన కల్పించకపోతే చదువురానివారు అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. వైద్య ఆరోగ్యశాఖ ఈ విషయంపై దృష్టి సారించాలి. – ఎడవెల్లి మోహన్‌రెడ్డి, సిర్సపల్లి

గడువు పొడిగించాలి



ఈ నెల 31 వరకు మాత్రమే అనుసంధానం నమోదు ఉంటే గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఆయుష్మాన్ భారత్ పథకం ఉపయోగాలు, అనుసంధాన వివరాలపై గ్రామంలో డప్పు చాటింపు వేస్తే ప్రయోజనం ఉండదు. అధికారులు గడువు పొడిగించాలి. – గంగారపు రాజేశ్వరి, కాట్రపల్లి

ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలి



తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్ పథకానికి అర్హులే. పథకం ఉపయోగాలు, లాభాలు, అనుసంధానంపై గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. వైద్య, ఆరోగ్య శాఖప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలి. – బింగి కరుణాకర్, సర్పంచ్, రంగాపూర్

- **అన్నమనేనికి సన్మానం**

కరీంనగర్ కల్చరల్: 33వ డివిజన్ భగత్‌నగర్‌కు చెందిన అన్నమనేని సుధాకర్‌రావు రాష్ట్ర రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్‌రావు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపా రు. సంఘం సభ్యులు చీటీ రామారావు, గౌరిశెట్టి మనోహర్‌రావు, వెంకటయ్య, గాంధీ, హరికిషన్, సంపత్‌రావు, యశ్వంత్ రెడ్డి, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- **ఉద్యోగ పెన్షనర్లకు కరువు భత్యం ఇవ్వాలి**

కరీంనగర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్లకు బాకీ ఉన్న మూడు విడతల కరువు భత్యాన్ని వెంటనే ఇవ్వాలని, ప్రతి నెలా మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని బీజేపీ విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సెల్ రాష్ట్ర కో–చైర్మన్ నరహరి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. పెండింగ్‌డీఏలను ప్రకటించకపోవడం, ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు.

- **నూతన కార్యవర్గం**

కరీంనగర్ కల్చరల్: 17వ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అసో సియేషన్ గౌరవ సలహాదారులుగా కోల ప్రశా ంత్, కొండపల్లి సతీశ్‌కుమార్, ఎ.లక్ష్మణ్‌రావు, అధ్యక్షుడిగా డి.మాధవరావు, ఉపాధ్యక్షులుగా బల్మూరి విజయసింహారావు, బి.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గజవాడ ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా ఎన్.నర్సింహాచారి, న్యాయ సలహాదారుగా బాస సత్యనారాయణరావు ఎన్నికయ్యారు. అలాగే సంయుక్త కార్యదర్శులుగా ఎం.కిషన్ ప్రసాద్, బి.శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జె.శరత్‌రావు, టి.శ్రీ కాంత్ గౌడ్ ఇతర కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు.

రామకృష్ణకాలనీలో వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్ అక్షయ్‌కుమార్

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీలో కరీంనగర్ ఫ్లోరెట్స్ పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు రెండు వందల మంది చిన్నారులను డాక్టర్ అక్షయ్‌కుమార్ పరీక్షించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. హాస్పిటల్‌లో నాణ్యమైన చికిత్స అందిస్తామని, లాభాపేక్ష లేకుండా సేవలందిస్తున్నామని చెప్పారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆస్పత్రి యాజమాన్యానికి సర్పంచ్ మీసాల అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్‌రెడ్డి, ఆశ వర్కర్ స్వరూప, హాస్పిటల్ సిబ్బంది రాజు యాదవ్, అఖిల, మౌనిక, అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి భారీ స్పందన

హుజూరాబాద్: పట్టణంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. సుమారు 790 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ... పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేశామన్నారు. శిబిరంలో వైద్యులు నాయినేని రమ్య, పి.శ్రీనివాస్, అత్తె భగీరథ, జే.భాగ్యలక్ష్మి, వినోద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్, మిడిదొడ్డి శ్రీనివాస్, ఏముల పుష్పలత, సుశీల, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి



మాట్లాడుతున్న నాగమణి

కరీంనగర్‌కల్చరల్: మహిళలపై హింస రోజురోజుకూ పెరిగిపోతోందని, రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలైమయ్యాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి డిమాండ్ చేశారు. ఐద్వా శ్రామిక మహిళ(సీఐటీయూ), ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ, యూటీఎఫ్ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల వారోత్సవ సభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. హత్యలు, అత్యాచారాలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, నేరస్తులకు వెంటనే శిక్షలు అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.కృష్ణవేణి, ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ కో–కన్వీనర్ శ్రీవాణి, డీవైఎఫ్‌ఐ గర్ల్స్ కో–కన్వీనర్ నీరజ, శ్రామిక మహిళా సమన్వయ జిల్లా నాయకురాలు సంపూర్ణ, ఐద్వా సలహాదారు గుడి కందుల సత్యం, రైతు సంఘం అధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శులు రజనీకాంత్, తిరుపతి, ప్రజాసంఘాల నాయకులు ద్యావ అన్నపూర్ణ, మాదాసు యమున, నరాల లావణ్య, శారద, లక్ష్మి రాజకుమారి, సంధ్య తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ పార్టీవి చిల్లర రాజకీయాలు

కరీంనగర్‌టౌన్: ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా, ఈడీ కేసుల దృష్టిని మరల్చడానికే ప్రగతి భవన్ డైరెక్షన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ చిల్లర రాజకీయం చేస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడంలో మన భాష, యాస పాత్రను మరిచిపోయిన కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు అహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ తెలంగాణ యాసలో మాట్లాడిన మాటలను వక్రీకరించి, ఏదో మహిళా జాతినే అవమానించినట్లు చిత్రీకరిస్తూ ఆందోళనలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. దీన్ని నిరసిస్తూ ఆదివారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో ఎంపీ సంజయ్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు దుబాల శ్రీనివాస్, కొరిటాల శివరామయ్య, కళ్లెం వాసుదేవరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, కటకం లోకేష్, జాడి బాల్‌రెడ్డి, పుప్పాల రఘు, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, మామిడి చైతన్య రమేష్, వరాల జ్యోతి, సుధాకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామడుగు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల 2002-03 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరికొకరు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామడుగు, దత్తోజీపల్లి సర్పంచులు పంజాల ప్రమీల, బండ అజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు, నాయకులు

హుజూరాబాద్: వరంగల్ జిల్లా పరకాలలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. స్పారింగ్, కట్టాస్ విభాగాల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఆదివారం పతకాలు సాధించిన విద్యార్థులను ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్‌ముజాహిద్ హుస్సేన్, పోపా జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్, బీఆర్‌ఎస్‌వై ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్‌హుస్సేన్, న్యూ కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ అభినందించారు.

బ్రాన్జ్ మెడల్ సాధించిన విద్యార్థి

రామడుగు: మండలంలోని గంగాధర గ్రామం వివేకానంద పాఠశాల మూడో తరగతి విద్యార్థిని మంచికట్ల సంజన వేములవాడలో జరిగిన మూడో ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో బ్రాన్జ్ మెడల్ సాధించినట్లు హెచ్‌ఎం ఉషారాణి తెలిపారు. మెడల్ సాధించిన సంజనను స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, మంచికట్ల శ్రీనివాస్, సంధ్య అభినందించారు.

కవాతు సక్సెస్‌తో బీఆర్‌ఎస్‌లో గుబులు

కరీంనగర్‌టౌన్: భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా జిల్లా కేంద్రంలో చేపట్టిన కరీంనగర్ కవాతు సక్సెస్‌తో బీఆర్‌ఎస్ నాయకుల గుండెల్లో గుబులు మొదలైందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డీసీసీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం చూసి అధికార పార్టీ నాయకులు తమ కోటకు బీటలు వారతాయనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, మేయర్ సునీల్‌రావు చేసిన ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయని, మచ్చలేని నేతలుగా ప్రజాదరణ పొందుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌లను విమర్శించే స్థాయి అధికారం కోసం పార్టీలు మారే మేయర్ సునీల్ రావుకు లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి, పదవులు అనుభవించినప్పుడు ఈ నేతల గురించి తెలియదా అని ప్రశ్నించారు. నగర పాలక సంస్థలో విచ్చలవిడిగా కమీషన్ల దందా, అవినీతి జరుగుతున్నాయని, దమ్ముంటే వాటికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. మరోసారి తమ నాయకులపై మాట్లాడితే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, రోహిత్‌రావు, కుర్ర పోచయ్య, జీడి రమేష్, మామిడి సత్యనారాయణరెడ్డి, ధన్నసింగ్, అనిల్‌కుమార్, ఎండీ చాంద్, పొరండ్ల రమేశ్, షహన్నా, నదీం, ముక్క భాస్కర్, రమేష్, అజ్మత్, కమల్, ఇమామ్, జమీల్ పాల్గొన్నారు.

హన్మాజిపల్లెలో పోచమ్మ బోనాలు



గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లె గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందుకుంటున్న శ్రీకాంత్

జమ్మికుంట: జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ పరిధిలోని సిలివేరు శ్రీకాంత్‌ను నియామకం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆదివారం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... చేనేత హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నూతన పాలకవర్గం ఎన్నిక

సైదాపూర్: సైదాపూర్ పురుషుల పొదుపు సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా వరుసగా నాలుగోసారి పైడిపల్లి రవీందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పైడిపల్లి రమేష్, పాలకవర్గ సభ్యులుగా కార్తీక్, పర్శరాములు, శ్రీనివాస్, రమేశ్‌ను సంఘం సభ్యులుగా ఎన్నుకున్నారు.

కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జూపాక శ్రీనివాస్‌చారి



శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘం నాయకులు

జమ్మికుంట: విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జూపాక శ్రీనివాస్‌చారి గెలుపొందారు. ఆదివారం పట్టణంలో అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. పోలోజు రవీందర్‌చారి, జూపాక శ్రీనివాస్‌చారి, గుండారపు శ్రీనివాస్‌చారి పోటీలో పాల్గొన్నారు. అత్యధికంగా ఓట్లు సాధించి జూపాక శ్రీనివాస్‌చారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా దురిశెట్టి రాజు, కోశాధికారిగా ధరణ సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా హుజూరాబాద్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వడ్లూరి రఘుచారి నూతన కమిటీని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

సభ్యత్వం కోసం నగదు అందజేత



నగదు అందజేస్తున్న ప్రమోద్‌కుమార్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలో లయన్స్ క్లబ్‌లో శాశ్వత సభ్యత్వం కోసం క్లబ్ పాస్ట్ గవర్నర్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి రూ. 51,116, అలాగే తిమ్మాపూర్ మండలం రామకృష్ణాకాలనీకి చెందిన అరుకోళ్ల సంపత్ రూ.11,116 ఆదివారం గన్నేరువరంలో క్లబ్ చైర్మన్ బొడ్డు సునీల్‌కు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బూర శ్రీనివాస్, గంప వెంకన్న, తేల్ల భాస్కర్ పాల్గొన్నారు.

వృద్ధులు, మహిళలకు పండ్లు పంపిణీ



పుట్టినరోజు వేడుకల్లో నాయకులు, తదితరులు

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌లో బీఆర్‌ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి వంగల శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి వృద్ధులు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, గట్టయ్య, నర్సయ్య, అజ్జు, పెట్టెం రమేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.